


# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం... 9490056011,9603969335 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



సంపుటి: 04 సంచిక: 35 ఆదివారం, అక్టోబర్ 11, 2026 వెల: రూ.4.00


# ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు కార్యాచరణ

- వచ్చే జూన్ వరకు నీరు, విద్యుత్ వినియోగంపై ముందస్తు ప్రణాళిక
- తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు
- విద్యుత్ కొరతను అధిగమించేందుకు పొదుపు మార్గాలు
- గ్రామస్థాయి నుంచి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 10

మన దునియా ప్రతినిధి :

ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో భవిష్యత్తులో తీవ్రమైన సంక్షోభం ఎదురయ్యే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాలకు సంబంధించి ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, వచ్చే జూన్ వరకు ఎదురయ్యే సమస్యలను సమర్థంగా ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు సిద్ధం చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను ముందుగా గుర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. కోవిడ్ సంక్షోభం సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కూడా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని సమీక్షా సమావేశంలో అధికారులకు స్పష్టం చేశారు.తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్తులో నీటి కొరత తీవ్రతరం కాకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి నిల్వలు, సరఫరా వ్యవస్థలు, వ్యవసాయ అవసరాలను సమన్వయంతో పరిశీలించి అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ప్రతి చుక్క నీటిని విలువైన వనరుగా భావించి వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నీటి వినియోగాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ రంగంలోనూ సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నప్పటికీ, మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో ఉండకపోవచ్చని వివరించారు. ఈ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం అత్యవసరమని స్పష్టం చేశారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంతవరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేందుకు అవసరమైన చర్యలు పరిశీలించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ డిమాండ్, సరఫరా పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

మిగతా 2లో



## అక్రమంగా నిల్వ ఉంచిన విదేశీ,

# డిఫెన్స్ మద్యం స్వాధీనం

నగరంలో అక్రమంగా నిలువ ఉంచిన విదేశీ, డిఫెన్స్ మద్యంను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిజామాబాద్ జిల్లాలో మద్యం శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం

మన దునియా వరుస కథనాలు రావడంతో అధికారుల్లో గుబులు

నిజామాబాద్‌జిల్లా ఇల్లీగల్ లిక్కర్ సీజర్ నగరం (నిజామాబాద్ )లో అక్రమంగా నిల్వ ఉంచిన విదేశీ, డిఫెన్స్ మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అరుణ్‌కుమార్ వివరాలు వెల్లడించారు.మ్యాపులు చూడండి మన దునియా ఎఫెక్ట్ :




బోధన్‌లో జోరుగా అక్రమ మద్యం?

అక్రమ విక్రయాలపై ఎక్సైజ్ శాఖ నిఘా ఎక్కడ?

మన దునియా ఎఫెక్ట్

చూస్తాం... రాస్తాం... మార్పు తీసుకొస్తాం

నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:

నిజామాబాద్ జిల్లా న్యాల్‌కల్, ముబారక్‌నగర్‌లో..నగరంలోని న్యాల్‌కల్, ముబాకర్‌నగర్‌లో ఇద్దరు వ్యక్తుల వద్ద విదేశీ, డిఫెన్స్ మద్యం అక్రమంగా నిలువ ఉన్నట్లు అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈక్రమంలో మూడ భాస్కర్, కంఠాల గంగారత్నం ఇళ్లలో 110బాటిళ్ల మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ బాటిళ్లను వారు విదేశాల నుండి వచ్చిన వారి నుండి కొనుగోలు చేశారని.. అలాగే ఇతర మార్గాల ద్వారా డిఫెన్స్ మద్యం తక్కువ ధరకు కొనుగోలు చేశారన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో సరిత, సిబ్బంది నజీర్ హుస్సేన్, గజేందర్, వి. రవి తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
ఆదివారం, అక్టోబర్ 11, 2026

# ఆటవి శాఖ అనుమతులు లేకుండా చెట్లను నరికిన వ్యక్తికి రూ.7 వేల రూపాయల ఫైన్

## ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్

## చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం లో దేవి తండా సమీపంలో మోతిలాల్ దాబా వెనకాల ఆటవి శాఖ అనుమతులు లేకుండా చెట్లను నరికిన వ్యక్తికి రూ.7 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వెల్లడించారు, ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా వాల్టా చట్టాన్ని ఉల్లంఘించినందుకు 2002 చట్టం ప్రకారం ఏడు వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. దేవి తండా కు చెందిన





ప్రెస్ నోట్

DPRO గారు,
నిజామాబాద్.

విషయం: చంద్రాయనపల్లి బీట్ – దేవి తాండా – అనుమతి లేకుండా చెట్ల నరికివేత గుర్తింపు – కేసు నమోదు – నివేదిక సమర్పణ – గురించి.

పై విషయమై సమర్పించునది ఏమనగా, తేది 10-10-2026 న మధ్యాహ్నం 02:00 గంటలకు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఇందల్వాయి శ్రీ రవి మోహన్ బట్ గారి ఆదేశాల మేరకు, నేను శ్రీ ప్రభాకర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఇందల్వాయి, మరియు శ్రీమతి వందన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,చంద్రాయనపల్లి బీట్ తో కలిసి చంద్రాయనపల్లి బీట్ పరిధిలోని దేవి తాండా, ఎన్‌హెచ్ 44 పక్కన గల మోతిలాల్ దాబా పక్కన తనిఖీ చేయడం జరిగింది.

తనిఖీ సమయంలో దేవి తాండా -గ్రామానికి చెందిన శ్రీ కుంట షేక్ మజీద్ s/o అల్లాబక్ష్ r/o వర్ని అనే వ్యక్తి దేవి తాండా, ఎన్‌హెచ్ 44 పక్కన గల మోతిలాల్ దాబా పక్కన 04 చెట్లను సుమారు 0.194 టన్నుల, వంట చెరకు నరికివేసినట్లు గుర్తించడం జరిగింది.

సదరు వ్యక్తికి చెట్లను అనధికారికంగా నరికివేయడం నేరమని తెలియజేసి, వాల్టా చట్టాలు మరియు సంబంధిత నిబంధనల ప్రకారం Rs. 7000/- జరిమాన విధించటం జరిగింది. జిల్లా అటవీ అధికారి, నిజామాబాద్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, నిజామాబాద్ మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఇందల్వాయి శ్రీ రవి మోహన్ భట్ గారి ఆదేశాల మేరకు వాల్టా చట్టం 2002 ప్రకారము కేసు నమోదు చేయడము జరిగింది.

అదేవిధంగా,జిల్లా అటవీ అధికారి, నిజామాబాద్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, నిజామాబాద్ శ్రీ ప్రశాంత్ బాజీరావు పాటిల్ గారు మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఎవరైనా అక్రమంగా చెట్లను నరికివేయడం, చెట్లకు నష్టం కలిగించడం లేదా వన్యప్రాణులకు హాని కలిగించే చర్యలకు పాల్పడినట్లయితే, వారిపై అటవీ మరియు వాల్టా చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడును. ప్రజలందరూ అటవీ సంపద మరియు వన్యప్రాణుల సంరక్షణకు సహకరించవలసిందిగా కోరడమైనది.

FOREST RANGE OFFICER
INDALWAI.

కుంట షేక్ మజీద్ అనే వ్యక్తి వంట చెరుకు కోసం ప్రభుత్వ అనుమతి లేకుండా నాలుగు చెట్లను నరికి వేయడం జరిగిందన్నారు, విషయం తెలుసుకున్న ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్, సెక్షన్ అధికారి ప్రభాకర్, బీట్ ఆఫీసర్ వందన ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా వన్యప్రాణులను వేటాడడం, చెట్టు నరకడం 2002వాల్టా చట్టం ప్రకారం నేరమని స్పష్టం చేశారు.




**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా నీలా గ్రామంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 70 వాహనాలను సీజ్ చేసినట్లు సమాచారం.నిజామాబాద్: జిల్లాలోని రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నీలా గ్రామంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో సరైన ధ్రువపత్రాలు లేని 70 వాహనాలను సీజ్ చేసినట్లు అందిన సమాచారం వెల్లడిస్తోంది.నీలా గ్రామంలో పోలీసుల విస్తృత తనిఖీలు.గ్రామాన్ని ఆరు విభాగాలుగా విభజించి తనిఖీలు.సరైన ధ్రువపత్రాలు లేని 70 వాహనాలు సీజ్.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు.ఆపరేషన్‌లో ఆరుగురు ఎస్సైలు, 40 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు సమాచారం.

**ఆరు బృందాలతో ఇంటింటి తనిఖీలు**

గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. గ్రామాన్ని ఆరు విభాగాలుగా విభజించి, ఆరు పోలీసు బృందాల ద్వారా ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించినట్లు సమాచారం.

**70 వాహనాలు సీజ్**

తనిఖీల్లో సరైన వాహన ధ్రువపత్రాలు లేని 70 వాహనాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులకు అక్కడికక్కడే జరిమానాలు విధించినట్లు వెల్లడించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం లేదా అనుమానాస్పదంగా సంచరించడం వంటి సందర్భాల్లో నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం.

**పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు**

ఈ కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, బోధన్ టౌన్ సీఐ వెంకట్ నారాయణ, రుద్రూర్ సర్కిల్ సీఐ కృష్ణ, రెంజల్ ఎస్సై ఎం. గంగాధర్‌తో పాటు సబ్ డివిజన్‌కు చెందిన ఆరుగురు ఎస్సైలు, 40 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు అందిన సమాచారం పేర్కొంటోంది.

# నిజామాబాద్ పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. 8 మంది పట్టివేత

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

నిజామాబాద్: నిజామాబాద్ నగరంలోని పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఫోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం.పద్మారావు నగర్లోని రోడ్ నంబర్ 3లో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మందిని పట్టుకోగా, వారి వద్ద నుంచి ఏడు సెల్ఫోన్లు, రూ.51 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భారత్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులకు విస్తృత అవకాశాలు

**- సింగపూర్‌లో జీఐసీ సీఈఓతో నిర్మలా సీతారామన్ భేటీ**

**- భారత్ ఆర్థిక వృద్ధి ప్రస్థానంపై చర్చ**

**- మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులకు ప్రాధాన్యం**

**- ఆర్థిక సేవల రంగంలోనూ పెట్టుబడులకు అవకాశాలు**

**సింగపూర్, అక్టోబర్ 10 మన దునియా ప్రతినిధి :**

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సింగపూర్‌లో జీఐసీ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి లిమ్ చౌ కియాట్‌తో సమావేశమయ్యారు. భారత్ ఆర్థిక వృద్ధి ప్రస్థానం, దేశంలో పెట్టుబడులకు అందుబాటులో ఉన్న అవకాశాలు, దీర్ఘకాలిక పెట్టుబడులకు విస్తరిస్తున్న మార్గాలపై ఇరువురూ చర్చించారు. ప్రపంచ స్థాయిలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు భారత్‌లో ఉన్న అవకాశాలు, దేశ ఆర్థికాభివృద్ధికి వాటి భాగస్వామ్యం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులు పెట్టే సంస్థలకు భారత్ ఒక ముఖ్యమైన గమ్యస్థానంగా నిలుస్తున్న నేపథ్యంలో ఈ చర్చకు ప్రాధాన్యం ఏర్పడింది.భారత్ దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి అవకాశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. దేశంలో కొనసాగుతున్న అభివృద్ధి ప్రక్రియ, వివిధ రంగాల్లో పెట్టుబడుల అవసరాలు, భవిష్యత్తులో ఆర్థిక కార్యకలాపాలు విస్తరించే అవకాశాలపై ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు. దీర్ఘకాలిక పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరమైన తోడ్పాటును అందించగలవని, అభివృద్ధి ప్రాధాన్య రంగాలకు నిధులు సమకూర్చడంలో సంస్థాగత పెట్టుబడిదారులు కీలక పాత్ర పోషించగలరనే అంశం చర్చలో చోటుచేసుకుంది. భారత్‌లో పెట్టుబడుల అవకాశాలను అంతర్జాతీయ సంస్థలు పరిశీలించేందుకు ఇటువంటి సమావేశాలు దోహదపడతాయి. మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడుల అవకాశాలు కూడా చర్చలో కీలకంగా నిలిచాయి. రవాణా, నిర్మాణం, ఇతర అభివృద్ధి సంబంధిత రంగాల్లో దీర్ఘకాలిక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం లభించే వీలుంది. భారీ పెట్టుబడులు అవసరమయ్యే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంస్థాగత పెట్టుబడిదారుల భాగస్వామ్యం ఉపయోగపడుతుంది. ఇలాంటి పెట్టుబడులు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక మద్దతు అందించడంతోపాటు, దేశంలో పెట్టుబడుల వాతావరణాన్ని మరింత విస్తరించేందుకు దోహదం చేయగలవు. ఆర్థిక సేవల రంగంలోనూ పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని సమావేశంలో చర్చించారు. దేశ ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్న కొద్దీ బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, పెట్టుబడి నిర్వహణ వంటి విభాగాల్లో దీర్ఘకాలిక నిధుల అవసరం పెరుగుతుంది.



# రాత్రికి రాత్రే 14 ఎకరాల ఫారెస్ట్ భూమి చదును





## ట్రాక్టర్ డోజర్ స్వాధీనానికి వెళ్లిన అటవీ అధికారులు

## అడ్డుకున్న గిరిజనులు

## పురుగుల మందు తాగిన మహిళ

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

కామారెడ్డి జిల్లాలో శుక్రవారం రాత్రి అటవి ప్రాంతంలో ట్రాక్టర్ లు, డోజర్ లు పెట్టి చదును చేస్తున్నారని సమాచారం వెళ్లిన అటవి అధికారులను, తండా వాసులు అడ్డుకున్నారు. నాగిరెడ్డి పేట్ మండలం పల్లెబోగుడా తండాలో రాత్రి ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అటవీ భూమిని చదును చేసేందుకు వినియోగించిన ట్రాక్టర్ డోజర్ను స్వాధీనం చేసుకునేందుకు వెళ్లిన అటవీశాఖ అధికారులను గిరిజనులు కామారెడ్డి జిల్లాలో శుక్రవారం రాత్రి అటవి ప్రాంతంలో ట్రాక్టర్ లు, డోజర్ లు పెట్టి చదును చేస్తున్నారని సమాచారం వెళ్లిన అటవి అధికారులను, తండా వాసులు అడ్డుకున్నారు. నాగిరెడ్డి పేట్ మండలం పల్లెబోగుడా తండాలో రాత్రి ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అటవీ భూమిని చదును చేసేందుకు వినియోగించిన ట్రాక్టర్ డోజర్ను స్వాధీనం చేసుకునేందుకు వెళ్లిన అటవీశాఖ అధికారులను గిరిజనులు నాగిరెడ్డిపేట మండలం పల్లే బొగుడ తాండాలో అడ్డుకోని వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ట్రాక్టర్ యజమాని వినోద్ తల్లి సంత్యాలి పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. అటవీశాఖ అధికారులకు అందిన సమాచారం మేరకు తండా శివారులో అటవీ భూమిలో సుమారు 14 ఎకరాలను ట్రాక్టర్ డోజర్ సహాయంతో చదును చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఎల్లారెడ్డి అటవీ రేంజ్ అధికారి రమేష్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని,భూమి చదును చేసేందుకు వినియోగించిన ట్రాక్టర్ డోజర్ను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. అయితే గతంలో ఇతరులు ట్రాక్టర్లతో ఫారెస్ట్ భూమిని చదును చేసినప్పటికీ తమ వాహనాలను ఎందుకు తీసుకెళ్తున్నారు అని గిరిజనులు అధికారులు ప్రశ్నిస్తూ అడుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ట్రాక్టర్ను తీసుకెళ్లేందుకు అధికారులు ప్రయత్నిస్తున్న సమయంలో యజమాని వినోద్ తల్లి సంత్యాలి పురుగుల మందు తాగినట్లు స్థానికులు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను తండావాసులు ద్విచక్రవాహనంపై ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ట్రాక్టరు నిప్పంటించేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. ఘటన గురించి తెలుసుకున్న నాగిరెడ్డిపేట పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు కార్యాచరణ: సీఎం

ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ రంగంలోనూ సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నప్పటికీ, మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో ఉండకపోవచ్చని వివరించారు. ఈ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం అత్యవసరమని స్పష్టం చేశారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంతవరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేందుకు అవసరమైన చర్యలు పరిశీలించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ డిమాండ్, సరఫరా పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం పడకుండా రైతులకు ముందస్తు సమాచారం అందించడం, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు ప్రణాళికలు రూపొందించడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. వర్షపాతం, నీటి నిల్వలు, విద్యుత్ అవసరాలు, వ్యవసాయ పరిస్థితులను సంబంధిత శాఖలు సమన్వయంతో సమీక్షించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏర్పడే పరిస్థితులను అంచనా వేసి, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు అవసరమైన సూచనలు అందించాలి. సంక్షోభం తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే ప్రమాదాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టాల్సిన చర్యలు, వాటి అమలు విధానం, అవసరమైన వనరులపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సినిమా, ప్రసార మాధ్యమాలు, కళాజాతలు, ఇతర సమాచార మార్గాల ద్వారా నీటి పొదుపు, విద్యుత్ ఆదా, వ్యవసాయంలో ముందస్తు జాగ్రత్తలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు పరిస్థితులపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే గుర్తించి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగితే సంక్షోభ తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే జూన్ వరకు నీరు, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో తలెత్తే సమస్యలను ఎదుర్కొనేందుకు శాఖల వారీగా కార్యాచరణ సిద్ధం చేయడంపై అధికారులు దృష్టి సారించనున్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
ఆదివారం, అక్టోబర్ 11, 2026

# ఆర్.ఆర్. నేషనల్ హైస్కూల్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు







**మన దునియా హనుమకొండ, అక్టోబర్ 10, 2026:**

హనుమకొండలోని అడ్వకేట్స్ కాలనీలో ఉన్న ఎస్.ఆర్. నేషనల్ హైస్కూల్‌లో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను తెలంగాణ ఎంగిలిపూల బతుకమ్మ ను గొప్పతనాన్ని ఇప్పుడు ముందు తారాల పిల్లలకు తెలిసే విధంగా కళ్ళకు కనువిందు చేసే విధంగా పెద్ద సంఖ్యలో స్కూలు పిల్లలు పేరెంట్స్ పాల్గొని బతుకమ్మను ఆడుతూ పాడుతూ పాఠశాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జోనల్ ఇన్‌చార్జ్ శ్రీ రాజేశ్వర్ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి వీణాధరి గారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి సుప్రజా రెడ్డి గారు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ విద్యార్థినులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేస్తూ, పండుగల ప్రాముఖ్యతను తెలియజేసేలా ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.ఎ పాఠశాల ప్రాంగణం బతుకమ్మ పాటలతో, పూల పరిమళాలతో పండుగ శోభను సంతరించుకుంది.

# ఎన్నికల వేళ వైసీపీలో గుబులు

## మున్సిపల్ చైర్మన్ కొట్టాలని టార్గెట్

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) చిలకలూరిపేట:**



ఎన్నికల నోటిఫికేషన్ తేదీ సమీపిస్తుండటంతో చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో గుబులు మొదలైంది. నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లతో పాటు చిలకలూరిపేట మున్సిపాలిటీలో చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులను ఏ స్థాయిలో నిలబెడతారో అర్థం కాక కేడర్ తలలు పట్టుకుంటోంది. ఎన్నికల ముంగిట దిశానిర్దేశం చేయాల్సిన నాయకత్వం పూర్తిస్థాయిలో లేకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ ఓట్లపైనే ఆశలు**

చిలకలూరిపేట పురపాలక పీఠాన్ని దక్కించు కునేందుకు పార్టీ వర్గాలు తీవ్ర కసరత్తు చేస్తున్నాయి. పట్టణంలో మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఓటు బ్యాంకు తమకే అనుకూలంగా ఉంటుందన్న అంచనాతో ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని వైసీపీ వ్యూహాలు రచిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు, కేడర్‌లో నెలకొన్న స్తబ్ధత ఈ వ్యూహాలకు ఎంతవరకు సహకరిస్తాయోనన్న చర్చ మొదలైంది.మారిన వార్డుల లెక్కలు.. ఈసారి పోటీ ఎలా? గత వైసిపి ప్రభుత్వ హయాంల

# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ముఖ్య నాయకుల సమావేశం

**మన దునియా, అక్టోబర్ 10,మంచిర్యాల జిల్లా**

రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అలాగే యంగ్ అండ్ డైనమిక్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి సారధ్యంలో శనివారం ఈ మైనారిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న రోజుల్లో పట్టణంలో మైనార్టీని బలోపేతం చేసి పట్టణంలోని 24 వార్డులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలియజేయడం జరిగిందని అలాగే మందమరి పట్టణ మైనార్టీ కమిటీని అతి తొందరగా వేయాలని మన కార్మిక మైనింగ్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండిహఫీజ్ మాజీ మైనార్టీ అధ్యక్షులు ఎండి జమీల్, సీనియర్ మైనార్టీ నాయకులు పాషా ఎండి సుకూర్ ఎండి సజ్జు, ఎండి చోటే మియా ఎండి నయుం, ఎండి షరీఫ్ ఇసాక్ యాకూబ్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫ్వాని మాతృమూర్తి కన్నుమూత

## - కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 10**

చిలకలూరిపేట:స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫ్వాని మాతృమూర్తి షేక్ హాఫిజా శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు, స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) మర్రి రాజశేఖర్ తక్షణమే రఫ్వాని నివాసానికి చేరుకుని, హాఫిజా భౌతికకాయానికి నివాళులర్పించారు.అనంతరం రఫ్వానితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ తీరని శోక సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని రఫ్వాని కుటుంబానికి తమ సానుభూతిని ప్రకటించారు.



# బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల జీవోలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు

రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య 2. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిపై న్యాయపరమైన అడ్డంకులు తెలిసినా 34 శాతం రిజర్వేషన్లు ప్రకటించడంలో ఆంతర్యమేమిటి? చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన గుజ్జుల ఈశ్వరయ్య3. బీసీలకు రిజర్వేషన్ల పేరుతో రాజకీయ నాటకాలు ఆపాలి కోర్టుల్లో నిలబడే చట్టబద్ధమైన పరిష్కారం చూపాలి!4. హైకోర్టు తీర్పు, సుప్రీంకోర్టు పరిణామాలు కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కావాలి బీసీలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి!5. బీసీల ఓట్ల కోసం జీవోలు కాదుడ వారి హక్కుల కోసం రాజ్యాంగ సవరణకు చంద్రబాబు కృషి చేయాలి!6. కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి మిత్రపక్షంగా ఉన్న చంద్రబాబు బీసీ రిజర్వేషన్ల కోసం ఎందుకు ఒత్తిడి తేవడం లేదు? గుజ్జుల ఈశ్వరయ్య7. తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్ల పరిరక్షణకు రాజ్యాంగపరమైన పరిష్కారం చూపాలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సీపీఐ డిమాండ్8. బీసీలకు నిజంగా న్యాయం చేయాలంటే జనగణనలో కులగణన చేపట్టాలి జనాభా గణాంకాల ఆధారంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి!9. బీసీల జనాభా లెక్కలు చెప్పకుండా రిజర్వేషన్లపై హామీలు ఇవ్వడం సామాజిక న్యాయం కాదు కులగణనపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి!10. బీసీలను ఎన్నికల ఓటు బ్యాంకుగా చూడటం మానాలి రిజర్వేషన్లపై మభ్యపెట్టే రాజకీయాలకు స్వస్తి పలకాలి! 11. ఇంద్రా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధమైన పరిష్కారం చూపాలి! 12. బీసీలకు న్యాయమైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి సీపీఐ డిమాండ్13. జీవోలు వద్దు హక్కులు కావాలి! హామీలు వద్దు రాజ్యాంగ రక్షణ కావాలి! బీసీల హక్కుల కోసం సీపీఐ పోరాటం14. భిక్షం వద్దు హక్కే కావాలి! బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలి!15. బీసీలను మభ్యపెట్టే ప్రకటనలు కాదు వారి భవిష్యత్తుకు భరోసా ఇచ్చే చట్టబద్ధమైన చర్యలు కావాలి! గుజ్జుల ఈశ్వరయ్య16. బీసీ రిజర్వేషన్లపై రాజకీయ ప్రచారం పక్కనపెట్టి రాజ్యాంగబద్ధమైన పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ ప్రకటించాలి! 17. సామాజిక న్యాయం పాలకుల దయ కాదు రాజ్యాంగ స్ఫూర్తితో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలి! 18. బీసీల హక్కులపై నిర్లక్ష్యం వీడాలి కులగణన, గణాంకాల సేకరణ, రాజ్యాంగపరమైన చర్యలపై కేంద్రంరాష్ట్రం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి!

# తవ్వినకొద్దీ బయటపడుతున్న రైస్‌మిల్లర్ల అక్రమాలు..

## సీఎంఆర్ ఇవ్వని రైస్‌మిల్‌పై కేసు నమోదు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

తవ్వినకొద్దీ బయటపడుతున్న రైస్‌మిల్లర్ల అక్రమాలు.. సీఎంఆర్ ఇవ్వని రైస్‌మిల్‌పై కేసు నమోదునిజామాబాద్ జిల్లాలో సీఎంఆర్ ఇవ్వని రైస్‌మిల్లులపై వరుస కేసులు నమోదవుతున్నాయి.జిల్లాలో నిజామాబాద్ సీఎంఆర్ ఇవ్వని రైస్‌మిల్లులపై వరుస కేసులు నమోదవుతున్నాయి. తాజాగా నగర శివారులోని సాయి రాజలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్‌మిల్లుపై అధికారులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు రూరల్ ఎస్‌హెచ్‌వో వివరాలు అందజేశారు.మ్యాప్‌లు చూడండిరైస్ మిల్ సీమర్ స్కాం సివిల్ సప్లయ్.. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు..నిజామాబాద్ జిల్లా గుండారం గ్రామంలోని సాయి రాజలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్‌మిల్లులో ఆగస్టు 13న పౌరసరఫరాల శాఖ అధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు నిర్వహించారు. రబీ 2022-23 ఖరీఫ్ 2025-26 సీజన్లకు సంబంధించి మొత్తం 3,593.452 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ కొరత ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు, పెనాల్టీ తదితర మొత్తాలు కలిపి రూ.8,34,48,130/- ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు.మ్యాప్‌లు చూడండిమిల్లర్ రూ.70లక్షలు చెల్లించినప్పటికీ, సంబంధిత రికార్డుల ప్రకారం బకాయిలు రూ.కోట్లల్లో ఉన్నట్లు గుర్తించారు. ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ చేసి, ఒప్పందం ప్రకారం ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా సదరు రైస్‌మిల్ ఇవ్వలేదు. దీంతో రైస్‌మిల్ మేనేజింగ్ పార్ట్‌నర్లు డి.హనుమంతరావు, డి. రాజేందర్‌లపై కేసు నమోదైంది. అలాగే ఈ లావాదేవీల్లో ఇతరుల పాత్రపై విచారణ చేపట్టనున్నారు.



# సింగరేణి కార్మికుల చెమట చుక్కలకు వచ్చిన లాభాలేవీ

**మన దునియా, అక్టోబర్ 10,మంచిర్యాల జిల్లా**



కేకే 5 గనిపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఉప ప్రధాన కార్యదర్శి అల్లి.రాజేందర్ కార్మికులను కలుసుకొని మాట్లాడుతూ గత 2 సం.లలో సంస్థకు వచ్చిన లాభాల నుండి 6000 కోట్లకు పైగా పక్కకు పెట్టినప్పటికీ కార్మికులకు సరైన బూట్లు బిట్లు పనిముట్లు సమయానికి ఇవ్వలేని స్థితికి యాజమాన్యం చేరినందున సంస్థకు లాభాలు వచ్చాయో లేదో ఆర్థిక పరిస్థితి ఏమిటో అని కార్మికులు ఆందోళన చెందుతున్నందున భరోసా కల్పించాల్సిన యాజమాన్యం ప్రభుత్వాలు స్పందించనందున రేపు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని ఏరియాలలో కోల్బెల్టు రహదారులపై విస్తరణ కార్యక్రమాలు చేయనున్నామని తెలిపారు .ఈ కార్యక్రమాల్లో కార్మికులు స్వచ్ఛందంగా వచ్చి తమ నిరసనను తెలియజేయాలని కార్మికులను కోరారు. ఇప్పటికే అన్ని యూనియన్లు విడివిడిగా వినతి పత్రాలు ఇవ్వడం, లకార్డులతో నిరసనలు తెలియజేస్తున్న పట్టించుకోవడంలేదని యాజమాన్యం ఈ నిరసనలను ఆందోళన ప్రోత్సహిస్తున్నట్లుగా అనిపిస్తున్నదని ఇలాంటి వైఖరి వల్ల పారిశ్రామిక సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉన్నదన్నారు. ప్రభుత్వం బొగ్గు సరఫరా కోసం రివ్యూ నిర్వహించడమే తప్ప కార్మిక సమస్యలపై స్పందించడం లేదని సొంతింటి కలపై కూడా ప్రభుత్వం స్పందించాలన్నారు. ఏదైనా సంస్థ సర్కులర్ ఇచ్చినప్పుడు మా గొప్పతనమంటూ చెప్పే యూనియన్లు కూడా లాభాలు ఎప్పుడు వస్తాయో చెప్పడానికి వెనుకడుగు వేస్తున్నారని, యాజమాన్యం ప్రభుత్వం చేతిలో ఇంతలా ఉండకూడదని స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని సంస్థను కాపాడు కోవాలన్నారు. కార్మిక సమస్యలపై ఏ యూనియన్ పిలుపునిచ్చిన కార్మికులందరూ యూనియన్లకు అతీతంగా మద్దతు తెలిపి యూనియన్ పోరాటాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ బద్రి.ఆదర్శ్, దొండ.నవీన్,రాజు, రాంబాబు, ప్రశాంత్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కలవల.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అమరావతి : రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుతో, 'మిశ్రా కమిషన్' నివేదికపై చర్చిస్తున్న ఏపీ కేబినెట్..!

ఆగస్టు 14న ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన 'రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్'. ఏపీలో బీసీ జనాభా 50.42 శాతంగా మిశ్రా కమిషన్ నివేదికలో వెల్లడి.'యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ప్రభుత్వ కుటుంబ డేటాబేస్' ఆధారంగా బీసీ జనాభా అంచనాలు.సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 'ట్రిపుల్ టెస్ట్' తప్పనిసరని నివేదికలో వెల్లడి.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు: ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం

**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ (వెనుకబడిన తరగతులు) రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల శాతాలను ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజేష్ రంజన్ నేతృత్వంలోని కమిషన్ అందించిన నివేదిక, సిఫార్సుల ఆధారంగా మొత్తం 8 విభాగాల్లో (కేటగిరీలలో) రిజర్వేషన్ల శాతాన్ని కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.కేటగిరీల వారీగా బీసీ రిజర్వేషన్ల వివరాలు:మేయర్ పదవులు: 35.29%మున్సిపల్ చైర్మన్ పదవులు: 33.02%అర్బన్ వార్డులు: 32.78%సర్పంచ్ స్థానాలు: 27.95%పంచాయతీ వార్డులు: 26.73%ఎంపీటీసీ (ప్రాదేశిక) స్థానాలు: 25.55%ఎంపీపీ (ప్రా) పదవులు: 24.60% జడ్పీటీసీ (గ్రామ) స్థానాలు: 24.60%జడ్పీ చైర్మన్ పదవులు: 23.08%స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన, నిబంధనలకు అనుగుణంగా న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేందుకే రాజేష్ రంజన్ కమిషన్ నివేదిక ఆధారంగా ఈ కేటాయింపులు చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మరింత ఊపందుకోనుంది.

# కామారెడ్డిలో నూతనంగా మీనాక్షి హాస్పిటల్ ప్రారంభం

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయం: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి పట్టణంలోని రామారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మీనాక్షి హాస్పిటల్‌ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని, పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నూతన ఆసుపత్రులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వైద్య రంగంలో సేవాభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, చాట్ల రాజేశ్వర్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు లడ్డు, సత్యం, సిద్దిక్, అంజాద్, చిట్టిబాబు, గంగాధర్, ముబషీర్, గొనె శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, రాజగౌడ్, మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూమని బాలరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, నౌసిలాల్, గణేష్ నాయక్, రాము కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.





# బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక చైతన్యంతోనే గొడ్డలిపార్టీ రాజకీయ ప్రస్థానానికి ముగింపు : ప్రత్తిపాటి







- ఆవిర్భావం నుంచి బీసీలు టీడీపీ పక్షాన నిలవడాన్ని జగన్ భరించలేకపోతున్నాడు.
- 16,800 స్థానిక సంస్థల పదవుల్ని బీసీలకు దక్కకుండా చేసిన బీసీ ద్రోహి జగన్.
- జగన్ అడ్డుకోకుంటే, బీసీలకు ప్రభుత్వ రిజర్వేషన్లే అమలయ్యేవి.
- జీవోల ద్వారా కూటమి ప్రభుత్వం బీసీలకు సముచిత రాజకీయ ప్రాధాన్యం కల్పించేది.
- ఐదేళ్లు బీసీల్ని అన్నివిధాల అణచివేసిన జగన్.. వైసీపీనేతలు, ఇప్పుడు వారి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది.
- నియోజకవర్గ బీసీ విస్తృతస్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

బలహీన వర్గాల రాజకీయ, సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు అతిపెద్ద అడ్డంకి, అవరోధం జగన్..వైసీపీయేనని, బీసీల్లో చైతన్యం.. ప్రశ్నించేతత్వం పెరిగినప్పుడే గొడ్డలిపార్టీ రాజకీయ ప్రస్థానం ముగుస్తుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గ బి.సి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దిబోయిన శివ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి బీసీల సమీక్ష సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడారు. టీడీపీ అధిష్టానం పార్టీ పరంగా అమలుచేయనున్న 34శాతం బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తూ.. ప్రత్తిపాటి, నియోజకవర్గ బీసీ నేతలకు స్వయంగా స్వీట్లు తినిపించారు. అనంతరం ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు.34 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన చంద్రబాబు ప్రకటించిన బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాడని, న్యాయస్థానాల్ని ఆశ్రయించి మరీ బలహీనవర్గాల రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్నాడని ప్రత్తిపాటి ఆక్షేపించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు, ఆపార్టీకే అండగా నిలుస్తున్నారన్న భావన జగన్ మనసులో నాటుకుపోయిందని, ఆ దురుద్దేశంతోనే బలహీన వర్గాల్ని అన్ని విధాలా అణచివేస్తున్నాడన్నారు. 2019-24 మధ్య రాజ్యాంగబద్ధంగా బీసీలకు దక్కాల్సిన 16,800కు పైగా స్థానిక సంస్థల పదవుల్ని జగన్ వారికి దూరం చేశాడని ప్రత్తిపాటి తెలిపారు. తమకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయం, మోసంపై ప్రశ్నించిన బీసీలను హతమార్చడానికి కూడా జగన్ వెనుకాడలేదన్నారు. జగన్.. వైసీపీ అడ్డుకోకుంటే, 34 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వపరంగానే అమలయ్యేవని, జీవోల ద్వారా కూటమి సర్కారు బీసీలకు న్యాయం చేసేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

**40 రోజుల ఎన్నికల దీక్షలో.. విజయమే మన లక్ష్యం.**

అన్నిరకాలుగా బీసీల్ని బలోపేతం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, బలహీన వర్గాల్ని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న నమ్మకం టీడీపీ అధినేతకు ఉందని ప్రత్తిపాటి చెప్పారు. 34 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్లు ప్రకటించాలన్నఆలోచనలో చంద్రబాబు ఉన్నారని, నేడో, రేపో ఆ ప్రకటన కూడా వెలువడే అవకాశముందన్నారు. 14న ఎన్నికల షెడ్యూల్, 15న నోటిఫికేషన్ వెలువడే అవకాశముందన్న ప్రత్తిపాటి. పట్టణంలోని అన్ని వార్డుల్లో కూటమి అభ్యర్థులే విజయం సాధించాలని, ఆ దిశగా మూడుపార్టీల శ్రేణులు క్షేత్రస్థాయి నుంచే పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలతో పాటు.. పంచాయతీలు, మండలాలు, జడ్పీటీసీల్లోనూ కూటమి విజయ పరంపర కొనసాగాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, రెండున్నరేళ్లలోచేసిన అభివృద్ధిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. 40 రోజుల ఎన్నికల దీక్ష తీసుకొని, విజయమే లక్ష్యంగా కూటమిశ్రేణులు నిబద్ధత, పట్టుదల, అంకితభావంతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు.

సమీక్ష సమావేశంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్మ్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బి.సి నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, ఆర్టీసీ కంచర్ల శ్రీనివాసరావు, తుపాకుల అప్పారావు, అవ్వారు లక్ష్మణ్, బ్రహ్మం , ఒంటిపల్లి వెంకట, అద్దంకి అనితా భాయి, నిమ్మకాయల ప్రసాద్, రంగనాథుల నాగేశ్వరరావు, రామాంజనేయులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా ఉన్నోళ్లు కాదు ఇక్కడికి వచ్చేది, ఆకలి కోసం పోరాడే వాళ్ళు ఇక్కడికి వచ్చేది

## బండారు శంకరయ్య దానమ్మ గార్ల జ్ఞాపకార్థంగా అన్నదానం

**మన దునియా,నార్కెట్ పల్లి, అక్టోబర్ 10.**

నార్కెట్ పల్లి,వాస్తవ్యులు బండారు శంకరయ్య దానమ్మ గార్ల జ్ఞాపకార్థం గా వారి కుమారుడు బండారు రాంబాబు రాజ్యలక్ష్మి, వారి మనవరాలు బండారు దేవర్షి కలిసి, బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 200మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 658 రోజున అన్నప్రాసద వితరణ చేయడం జరిగింది. బండారు రాంబాబు మాట్లాడుతూ గుడిలల్లో, సత్రాలల్లో, డబ్బులు ఉన్నవారికి అన్నదానం చేయడం గొప్పతనం కాదు అని, నిరుపేదలు, బాటసారులకు, ఒక్క పూట అయిన అన్నం పెడితే వారి యొక్క ప్రాణాలను కాపాడినవారు ఐతం అని సంకల్పం తో శనివారం మహాలయ అమావాస్య సందర్భంగా పితృదేవతలు శాంతి కలకలగాలి అని, మన నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యం నిర్వహించే అన్నప్రాసదా వితరణ లో నిర్వహించారు. ఇందులో భాగంగా నార్కెట్ పల్లి పట్టణం కీ చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పసునూరి దయాకర్ వాసవి దంపతులకు కుమారుడు వెంకటేష్, కూతురు పూజిత, వారి పితృ దేవతలు పసునూరి శ్రీహరి రాములమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా అమలాయ అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు,పసునూరి దయాకర్,వార్త విలేకరి, బండారు రాంబాబు, మంచిగంటి శ్రీనివాస్ రత్నవతి,గుంటూరి ఈశ్వర్ రావు విక్రమాచారి తదితరులు పాల్గొన్నారు.




# భవాని దీక్ష స్వీకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**మన దునియా,కరీంనగర్:అక్టోబర్ 10**

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్‌లోని చైతన్యపురి శ్రీ మహాశక్తి దేవాలయంలో వేద పండితుల ఆశీర్వచనాలతో బండి సంజయ్ అమ్మ వారి మాలాధారణ స్వీకరించారు.దీక్షలో భాగంగా ఎర్రని వస్త్రాలు ధరించి అమ్మవారిని దర్శించుకున్న బండి సంజయ్, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సురక్షితంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలందరి జీవితాల్లో ఎల్లప్పుడూ సుఖసంతోషాలు నిండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.11 రోజుల పాటు కొనసాగనున్న ఈ దీక్షా కాలమంతా ఆయన ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో గడపనున్నారు. దీక్షా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు, వివిధ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చే వారి కోసం ఆలయ ప్రాంగణంలోనే ప్రత్యేకంగా ఒక టెంట్ ఏర్పాటు చేశారు. మరోవైపు నవరాత్రి ఉత్సవాల వేళ మహాశక్తి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. ముఖ్యంగా భవానీ మాలధారులు, యువత పెద్ద సంఖ్యలో దీక్షలు స్వీకరిస్తున్నారు. గత 16 ఏళ్లుగా ఈ ఆలయంలో దీక్షలు స్వీకరిస్తున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లతో పాటు ఉచితంగా ప్రసాదాలు, భోజన వసతులను ఆలయ నిర్వాహకులు కల్పిస్తున్నారు. ఈ ఉత్సవాల నిర్వహణను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా పర్యవేక్షిస్తుండటం గమనార్హం.



# నియోజకవర్గ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : ప్రత్తిపాటి

- జల్ జీవన్ మిషన్ నిధులతో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు.
- 27 గ్రామాలకు సాగర్ నుంచి కృష్ణా జలాల తరలిస్తాం.
- రూ. 67 కోట్లతో త్వరలోనే పనుల ప్రారంభం.
- మానుకొండవారిపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి.
- పల్లెపండుగ 3.0లో భాగంగా యడ్లపాడు, చిలకలూరిపేట మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ప్రత్తిపాటి, మర్రెడ్డి.

గత పాలకుల అసమర్థ పాలనతో నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందని, చివరకు ప్రజలకు సురక్షితమైన తాగునీరు కూడా అందించలేకపోయారని, కూటమి ప్రభుత్వ కృషితో త్వరలోనే ప్రజలకు కృష్ణా జలాలు అందనున్నాయని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.యడ్లపాడు, చిలకలూరిపేట మండలాల్లో శనివారం ప్రత్తిపాటి పలు అభివృద్ధి పనుల ప్రారంభించి, మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, తొలుత యడ్లపాడు మండలం సందెపూడి ఎస్సీ కాలనీలో రూ.35 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం చిలకలూరిపేట మండలం వేలూరులో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, పాఠశాల ప్రహరీలను ఇరువురు నాయకులు ప్రారంభించారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించే సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చివరిగా మానుకొండవారిపాలెంలో రూ.40 లక్షల నిధులతో నిర్మించిన మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించి, అక్కడ ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రజల తాగునీటి కష్టాలకు పరిష్కారం.. రూ.67 కోట్లతో 27 గ్రామాలకు కృష్ణా జలాలు.**

నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని, జల్ జీవన్ మిషన్ (జేజేఎమ్) లో భాగంగా తొలుత 27 గ్రామాలకు నాగార్జున సాగర్ నుంచి కృష్ణా జలాలను తరలించబోతున్నామని, ఇందుకోసం రూ.67 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రధాన సమస్యను పరిష్కరిస్తే, ప్రజలకు నీటి కష్టాలు తీరుతాయని, ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయని ఆయన తెలిపారు. మానుకొండవారిపాలెం నాయకులు అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, ఒక సమస్య తీర్చిన వెంటనే మరోదాన్ని వెంటనే తనముందు





పెడతారని ప్రత్తిపాటి చెప్పారు. కూటమి ప్రభుత్వంలో పొలాలకు వెళ్లే రోడ్లకు కూడా మహర్దశ పట్టిందన్నారు.

**ప్రత్తిపాటి నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి : మర్రెడ్డి.**

ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు రైతుల సంక్షేమానికి తీవ్రంగా కృషి చేశారని రాష్ట్ర వ్యవసాయ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల మేలు కోరే నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు అని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. జలమే జీవమనే నానుడిని ప్రభుత్వం ఆచరణలో నిజం చేస్తోందని, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే దిశగా సాగుతోందని శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు మద్దినేడి శివరామకృష్ణ, సుబ్బారావు, సీతారామయ్య, వేణు, ప్రభుదసు, రాజేష్, వీర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, అధికారులు డి.ఈ అరునాధబాబు, ఏ.ఈ సూర్యతేజ, హరిబాబు, టీడీపీ నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేట అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా)**

చిలకలూరిపేట పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్‌ను పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేపట్టారు.



# నవోదయ ప్రవేశ దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పొడిగింపు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**



నిజామాబాద్ జిల్లా :బాల్కొండ: ప్రతిభావంతులైన విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాలు మంచి అవకాశాన్ని కల్పిస్తున్నాయని బాల్కొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ తెలిపారు. 202728 విద్యా సంవత్సరానికి సంబంధించి జవహర్ నవోదయ విద్యాలయాల్లో 9వ మరియు 11వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశాల కోసం నిర్వహించే ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన వెల్లడించారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, సంబంధిత తరగతి అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 2027 ఏప్రిల్ 10న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు నవోదయ విద్యాలయ సమితి అధికారిక పోర్టల్ సందర్శించి వయోపరిమితి, అవసరమైన ధ్రువపత్రాల వివరాలను పరిశీలించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ, చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఆర్థికంగా ఉన్నోళ్లు కాదు ఇక్కడికి వచ్చేది, ఆకలి కోసం పోరాడే వాళ్ళు ఇక్కడికి వచ్చేది

## బండారు శంకరయ్య దానమ్మ గార్ల జ్ఞాపకార్థంగా అన్నదానం





**మన దునియా,నార్కెట్ పల్లి, అక్టోబర్ 10.**

నార్కెట్ పల్లి,వాస్తవ్యులు బండారు శంకరయ్య దానమ్మ గార్ల జ్ఞాపకార్థం గా వారి కుమారుడు బండారు రాంబాబు రాజ్యలక్ష్మి, వారి మనవరాలు బండారు దేవర్షి కలిసి, భిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 200మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 658 రోజున అన్నప్రాసద వితరణ చేయడం జరిగింది. బండారు రాంబాబు మాట్లాడుతూ గుడిలల్లో, సత్రాలల్లో, డబ్బులు ఉన్నవారికి అన్నదానం చేయడం గొప్పతనం కాదు అని, నిరుపేదలు, బాటసారులకు, ఒక్క పూట అయిన అన్నం పెడితే వారి యెక్క ప్రాణాలను కాపాడినవారు ఐతం అని సంకల్పం తో శనివారం మహాలయ అమావాస్య సందర్బంగా పిత్రుదేవతలు శాంతి కలకలగాలి అని, మన నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యం నిర్వహించే అన్నప్రాసదా వితరణ లో నిర్వహించారు. ఇందులో భాగంగా నార్కెట్ పల్లి పట్టణం కీ చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పసునూరి దయాకర్ వాసవి దంపతులకు కుమారుడు వెంకటేష్, కూతురు పూజిత, వారి పిత్రు దేవతలు పసునూరి శ్రీహరి రాములమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా అమలాయ అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు,పసునూరి దయాకర్,వార్త విలేకరి, బండారు రాంబాబు, మంచిగంటి శ్రీనివాస్ రత్నవతి,గుంటూరి ఈశ్వర్ రావు విక్రమాచారి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సభ్యుడు జగన్మోహన్ గౌడ్ సన్మానించిన రోటరీ క్లబ్

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ కి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన న్యాయవాది మల్లెపూలు జగన్మోహన్ గౌడ్ ను నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ ప్రవైట్ హాల్లో నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ సంస్థ సభ్యులు శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్షుడు పాదాల సత్తయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ ససంస్థ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు రక్తదాన సేవలు సామాజిక సేవా కార్యక్రమాలు మరింత చేరువా అయ్యేవిధంగా కృషి చేయాలని, రోటరీ క్లబ్ జేమ్స్ కూడా రెడ్ క్రాస్ సొసైటీ బలిపీఠం తమ కూడా సహాయ సహకారాలను అందిస్తున్నారు కార్యక్రమంలో నిజామాబాద్ రోటరీ క్లబ్ జేమ్స్ అధ్యక్షుడు పాదాల సత్తయ్య కార్యదర్శి తాటిపాముల రాంప్రసాద్ కోశాధికారి అల్లాడి నాగరాజు రోటరీ సభ్యులు రంజిత్ సింగ్, కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు






# రేపు చిలకలూరిపేటలో HAM పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా)**

చిలకలూరిపేట పట్టణంలోని చీ=ు సెంటర్ వేదికగా రేపు (ఆదివారం, 11-10-2026) ఉదయం 10:30 గంటలకు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (నూావీ) పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ అభివృద్ధి పనులకు మాజీ మంత్రివర్యులు, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారని మున్సిపల్ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొననున్నారు.

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# బాల్కొండ బతుకమ్మ సంబరాలు ఎంతో భక్తిశ్రద్ధలతో

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర, మదర్ తెరిసా హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో సాగాయి. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎంతో భక్తిశ్రద్ధలతో విశేషంగా అలంకరించిన భారీ పూల బతుకమ్మ స్థానిక ప్రజల కళ్లను కట్టిపడేసింది. బతుకమ్మ గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు జానపద, భక్తి మరియు ట్రెండింగ్ పాటలకు వేసిన నృత్యాలు ఊరి జనాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల కరెస్పాండెంట్ కే. రామలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కే. సుబ్బారెడ్డి, కే. నరసింహారెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రోత్సాహాన్ని అందించారు. తెలంగాణ విశిష్ట సంస్కృతికి అద్దం పడుతూ జరిగిన ఈ వేడుకలు బాల్కొండ ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని నింపాయి.

# మద్యం మత్తులో బోధన్.. అధికారులు మౌనం ఎందుకు?

**పట్టణం నుంచి పల్లె వరకు అక్రమ మద్యం విక్రయాలు**

**అధికారుల తనిఖీ ఎక్కడ? ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

**బోధన్ మండలం అక్టోబర్10: నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు అక్రమ మద్యం విక్రయాలు పెరిగిపోతున్నాయనే ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఎక్కడ చూసినా బేట్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ, శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సిన పోలీసు శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ విక్రయాలపై ఫిర్యాదులు ఉన్నప్పడికి చర్యలు కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

**బెల్టు షాప్**

మద్యం అందుబాటు పెరగడంతో కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులు కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు..మద్యం విముక్తి సమాజం కోసం...ప్రజల ఆందోళన కుటుంబాల్లో కలహాలుఆర్థిక ఇబ్బందులుయువత మద్యానికి ఆకర్షితంసమాజంలో నేరాల పెరుగుదల ఇకనైనా అధికారులు మేల్కొని అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జనసేనను తక్కువ చేస్తే సహించేది లేదు స్పష్టం చేసిన జనసేన పార్టీ నాయకులు

**మన దునియా,నాగాయలంక:అక్టోబర్ 10**



నాగాయలంక: అవనిగడ్డలో ఇటీవల జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాదుపై కొంతమంది టీడీపీ నాయకులు చేసిన విమర్శలను జనసేన పార్టీ నాగాయలంక మండల నాయకులు ఖండించారు. శనివారం నాగాయలంకలో జనసేన పార్టీ మండల నాయకులు బండ్రెడ్డి హరి, భోగాది శివ విష్ణు, మండలి ఉదయభాస్కర్ మాట్లాడుతూ టీడీపీ విస్తృత సమావేశంలో జనసేన పార్టీ బలం గురించి చర్చ అవసరమా? అని ప్రశ్నించారు. జనసేన పార్టీని తక్కువ చేసి మాట్లాడే అవసరం ఏమొచ్చిందన్నారు. జనసేన పార్టీపై, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుపై మండల బాలవర్ధి, తలశిల స్వర్ణలత, మెండు లక్ష్మణరావు తదితరులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. 2014లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే 80 వేల ఓట్లు వచ్చాయని, 2019లో టీడీపీ విడిగా పోటీ చేస్తే 57 వేల ఓట్లు వచ్చాయని, 2024లో కలిసి పోటీ చేస్తే లక్షా 13వేల ఓట్లు వచ్చాయన్నారు. భుజాలపై మోసి గెలిపించామంటున్న బాలవర్ధి 2024ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు రాష్ట్రంలో గెలిచిన ప్రతి టీడీపీ ఎమ్మెల్యేను నేటికీ భుజాలపై మోస్తున్న జనసేన నాయకుల కష్టం శ్రమ కనిపించలేదా అని ప్రశ్నించారు. జనసేన గురించి మాట్లాడితే సహించేది లేదన్నారు. జనసైనికులు ఆత్మాభిమానం తాకట్టుపెట్టే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో వైసీపీకి భయపడి గుమ్మం దాటని టీడీపీ నాయకులు అవసరం తీరాక ఏరు దాటాక బోడి మల్లన్న తరహాలో మాట్లాడటం సరికాదన్నారు. కూటమి ఏర్పాటు, ఎన్నికల్లో విజయంలో కీలకపాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో కలిసి పని చేస్తుంటే, స్థానిక నాయకులు కవ్వించే వ్యాఖ్యలు చేయడం పద్ధతి కాదన్నారు. ఇటీవల టీడీపీ నిర్వహించిన ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ విజయాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఎక్కడా కూడా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఫోటోలు గాని, ప్రస్తావన గాని లేకుండా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఎన్నికల ముందు జనసేన కావాలి, పవన్ కళ్యాణ్ కావాలి, జనసేన పార్టీ ఓట్లు కావాలి కానీ కూటమి ప్రభుత్వ విజయాలు ప్రజల దృష్టికి తీసుకు వెళ్లే ప్రయత్నంలో జనసేన గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. అయినప్పటికీ ఎమ్మెల్యే సూచన మేరకు తామేక్కడా ఈ అంశంపై ఇప్పటివరకు విమర్శలు చేయలేదన్నారు. ప్రభుత్వ విజయాలు ప్రజల మధ్యకు తీసుకువెళ్లే కీలకమైన కార్యక్రమంలో జనసేనను కలుపుకోని టీడీపీ నాయకులు ఇటీవల రహదారులకు సాస్కి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రికి పార్టీ పరంగా గ్రామాల్లో జన సైనికులు పాలాభిషేకాలు చేసుకుంటే దాన్ని విమర్శించడం సరికాదన్నారు. బీసీ గ్రామాల్లో జనసేన బలాబలాల గురించి ఒక నాయకుడు చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. ఏ గ్రామంలో ఏ పార్టీకి ఎంత బలము ఉందో ఎంత పెరిగిందో మీరు ఎలా చెబుతారన్నారు. సుధీర్ఘ రాజకీయ చరిత్రలో ఏకఛత్రాధిపత్యంగా అధికారం చెలాయించిన అనేక పార్టీలు ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నాయని ప్రశ్నించారు. పార్టీల బలాబలాలు ప్రజల ఆలోచనలు బట్టి ప్రతి ఎన్నికలకు మారుతూ ఉంటాయని వాస్తవం తెలియదా అని ప్రశ్నించారు. సమన్వయ కమిటీలో అంతర్గతంగా చర్చించుకోవాల్సిన అంశాలు బహిరంగ వేదికపై మాట్లాడటం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ వారికి ఎన్ని పదవులు తీసుకున్నారో గుర్తు లేదా అన్నారు. వేదికల మీద ఎమ్మెల్యే పక్కన టీడీపీ నాయకులు కూర్చున్నప్పటికీ పెద్దలు అనే గౌరవంతో తాము వెనుక ఉన్నామన్నారు. తమను పిల్లల పార్టీ అంటే తాము వారిని వృద్ధుల పార్టీ అనలేమా అని ప్రశ్నించారు. గత రెండున్నర ఏళ్లుగా అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అభివృద్ధి ప్రదాత, మంచివారు అని పొగిడిన నాయకులకు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి నియామకం తరువాత ఈ సమస్యలన్నీ వచ్చాయన్నారు. ఈ విమర్శలు చేయటం తెలిసి జరిగినా తెలియక జరిగినా ఈ ప్రభావం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఇంచార్జిపై ఉందన్నారు. తాము జన సైనికులుగా ఏనాడు ఎమ్మెల్యే మాట దాటి మాట్లాడబోమన్నారు. ఇకముందు జనసేన పార్టీని తమ ఎమ్మెల్యేను తక్కువ చేసి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. పరస్పరం గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని మిత్ర ధర్మం పాటించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు), పీఏసీఎస్ అధ్యక్షులు ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ పిరాటి శిరీష, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పద్యాల వెంకట ప్రసాద్, పార్టీ నాయకులు రేవు సువర్ణ రాజు, ముమ్మారెడ్డి సురేష్, మాదివాడ అర్జునరావు, తోట కొండలు, మాజీ సర్పంచ్ దాసరి రాంబాబు, ఏటిమొగ నీటి సంఘం అధ్యక్షులు అనిమిశెట్టి వెంకటేశ్వరరావు, సనకా శేషు, బీసాబత్తుని లంకేశ్వరరావు, భోగాది కరుణాకర్ రేమాల మురళీ, తోట రత్నారావు, కైతేపల్లి ఆనంద్, యర్రంశెట్టి బసవ, రేమాల నరసింహారావు, కారాని రాంకుమార్, పిరాటి బలరాం, యర్రంశెట్టి సాయి, భోగాది సతీష్, పొన్నూరు భాను, మత్తి చిన్నరాజా తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రైల్వే స్టేషన్ లో 18 కిలోల గంజాయి పట్టివేత

**రూ.9 లక్షల విలువైన సరుకు స్వాధీనం - మధ్యప్రదేశ్ వ్యక్తి అరెస్ట్**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: మన దునియా:కామారెడ్డి, అక్టోబర్ 10:**





కామారెడ్డి రైల్వే స్టేషన్ లో ఎక్సైజ్ శాఖ జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 18 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న మధ్యప్రదేశ్ కు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.9 లక్షలు. దసరా పండుగ నేపథ్యంలో అక్రమ మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నాగవల్లి ఎక్స్ ప్రెస్ రైలులో గంజాయి తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాసులు నేతృత్వంలో కానిస్టేబుళ్లు అమృత్ రెడ్డి, శిరీష, రాజు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆర్పీఎఫ్ సిబ్బంది సహకరించారు. అనుమానాస్పదంగా కనిపించి పారిపోయేందుకు ప్రయత్నించిన వ్యక్తిని తనిఖీ చేయగా 18 కిలోల గంజాయి లభించింది. నిందితుడిని మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినికి చెందిన అశోక్ (26) గా గుర్తించారు. ఒడిశాలోని టిట్లాగఢ్ నుంచి నాగవల్లి ఎక్స్ ప్రెస్ లో గంజాయిని తీసుకుని సోలాపూర్ కు తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. అక్రమ మాదకద్రవ్యాలపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 2523కు కాల్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి తెలిపారు. పండుగ సమయంలో అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్ పోటీలకు స్థానిక విద్యార్థులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా మన దునియా**

ఈ నెల 11వ తేదీన ఆసిఫాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎన్టీపీసీ మరియు జీడీకే ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు.అండర్10 బాలుర 200 మీటర్ల పరుగు పందెంలో సెయింట్ క్లెర్ పాఠశాల విద్యార్థి జశ్వంత్, అండర్10 బాలికల 60 మీటర్ల పరుగు పందెంలో మాతృమందిర్ పాఠశాల విద్యార్థిని ఆదర్శ, అండర్12 బాలికల 60 మీటర్ల పరుగు పందెంలో శ్రీ సిద్ధార్థ పాఠశాల విద్యార్థిని యజ్ఞశ్రీ పాల్గొననున్నట్లు కోచ్ సుధేష్ తెలిపారు.వీరి ఎంపిక పట్ల ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.అక్టోబర్ 4వ తేదీన సుల్తానాబాద్‌లో జరిగిన పెద్దపల్లి జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వీరు ప్రతిభ కనబరిచినట్లు పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కొమ్ము గట్టయ్య తెలిపారు.



# సింగరేణి కార్మిక గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**మన దునియా, అక్టోబర్ 10,మంచిర్యాల జిల్లా**

ఈ నెల 14-10-2026న రామగుండంలో నిర్వహించనున్న సింగరేణి కార్మిక గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా, రేపు(ఆదివారం) ఉదయం 9:00 గంటలకు మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో ముఖ్య సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హాజరై అధ్యక్షత వహించనున్నారని ఈ నెల 14న రామగుండంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో, సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో చర్చించి, నాయకులకు బాల్క సుమన్ దిశానిర్దేశం చేయనున్నారు.కావున మందమర్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు, మహిళా నాయకురాళ్లు మరియు పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ రేపు ఉదయం 9:00 గంటలకు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరుతున్నామని అన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
ఆదివారం, అక్టోబర్ 11, 2026

# అమర కళాకారులకు ఘనంగా నివాళులు

## గోదావరిఖని కళారంగానికి సేవలందించిన 60 మంది కళాకారుల స్మరణ

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లామన దునియా**

గోదావరిఖని కళారంగానికి విశిష్ట సేవలందించి కన్నుమూసిన అమర కళాకారుల స్మారకార్థం గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. పిత్ర అమావాస్యను పురస్కరించుకొని గోదావరిఖని ఆర్టీసీ డిపో సమీపంలోని శ్రీ వెంకటేశ్వర సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది అమర కళాకారులను స్మరించుకొని ఘనంగా నివాళులర్పించారు. సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమర కళాకారుల సతీమణుల చేత జ్యోతి ప్రజ్వలన చేయించి, రెండు నిమిషాలపాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దయ పుల్లయ్య సతీమణి లక్ష్మి, దాముఖ పోచం సతీమణి సుశీల, పౌరాణిక అలంకరణ కళాకారుడు వడ్డేపల్లి బానయ్య సతీమణి సుజాత, పౌరాణిక రామాయణ కళాకారుడు కారుపాకల అంజయ్య సతీమణి మాధవిలను శాలువాలు, జ్ఞాపికలతో ఆత్మీయంగా సన్మానించారు. గోదావరి కళా సంఘాల సమాఖ్య అభివృద్ధికి సేవలందించిన సీహెచ్ జాకబ్, డాక్టర్ కే. వెంకటేశ్వర్లు, రాదండి రాజలింగయ్య, బొమ్మక శివరాం, సల్లం ప్రభుకుమార్, దాముఖ పోచం, వడ్డేపల్లి బానయ్య, నెట్టూరి రాజరత్నం తదితర కళాకారుల సేవలను గుర్తుచేసుకున్నారు. వారు ఆలపించిన గీతాలను స్మరించుకుంటూ కళాకారులు తమ గానంతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినిమా పాటలు, జానపద గీతాలు, లలిత గీతాలు, భజన గీతాలతోపాటు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. సుమారు 200 మంది కళాకారులు తమ ప్రదర్శనలతో అమర కళాకారులకు ఘనంగా అంజలి ఘటించారు. కార్యక్రమంలో పాల్గొని గానం, నృత్య ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు. అమర కళాకారులు అందించిన సేవలు కళారంగానికి చిరస్మరణీయమని, వారి కళా వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందిస్తూ కొనసాగిస్తామని కళాకారులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య ఉపాధ్యక్షుడు సోగాల వెంకటి, ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, ప్రచార






కార్యదర్శి నాగుల శ్రీనివాస్, సలహాదారులు కాసిపాక రాజమౌళి, నూకల మొండి, టీ. అంజిబాబు, లెల్లెల వెంకటేశ్వరరావు, వేముల అశోక్, కొండల మారుతి, సిరికొండ బోస్, లావణ్య, పుష్పలత, సందీప్, కాలిగంటి సంపత్, బట్టల గీత, నృత్య దర్శకుడు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ ఉద్యమంపై ఉక్కుపాదం మోపడాన్ని ఖండించిన సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ అక్టోబర్ 10 మన దునియా**



దేశంలో 13 కోట్ల మంది ఓట్లను తొలగించి, పౌరుల ప్రాథమిక హక్కులను హరించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా నేడు (అక్టోబర్ 10న) తలపెట్టిన ఉద్యమానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మోడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఢిల్లీలో జరగబోయే ఆందోళనను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రైళ్లను రద్దు చేయడం, మెట్రో స్టేషన్లను మూసివేయడం అత్యంత నిరంకుశ, అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రజల, యువత హక్కులను కాలరాయడమేనని ఆరోపించారు. మోడీ, అమిత్ షాల నేరాలను, అక్రమంగా ఎన్నికవుతున్న తీరును కప్పిపుచ్చుకునేందుకే ఈ నిర్బంధ కాండకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే సుమారు 10 వేల మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని, ప్రజా ఉద్యమాలను చూసి మోడీ ప్రభుత్వం బెంబేలెత్తుతోందని, ఇది పూర్తిగా పిరికిపంద చర్య అని అభివర్ణించారు. ఎన్ని నిర్బంధాలను ప్రయోగించినా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా సాగుతున్న ఈ ఉద్యమాన్ని ఆపలేరని, ఈ ఆంక్షల ద్వారానే ఈ ఉద్యమం ఒక మెట్టు విజయం సాధించిందని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఈ నిర్బంధ కాండకు వ్యతిరేకంగా దేశంలోని విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేయాలని నూపా భాస్కర్ పిలుపునిచ్చారు.

# 21వ డివిజన్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా మన దునియా**



రామగుండం 21వ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం, ఎఫ్‌సీఐ గేటు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాలు, నగర మేయర్ మహంకాళి స్వామి సూచనల మేరకు ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, కేబుళ్లు, తక్కువ వోల్టేజీ సమస్యలు, ఇళ్లపై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను పరిశీలించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతోపాటు గొల్లవాడలోని విద్యుత్ లైన్లకు సంబంధించిన మధ్య స్తంభాల వద్ద ఏబీ కేబుళ్ల మార్పు పనులు చేపట్టాల్సిన అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎన్పీడీసీఎల్ సహాయ ఇంజినీర్ జమీల్, సంబంధిత పనులను త్వరితగతిన ప్రారంభించి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో లైన్‌మెన్ కుందారపు నరసింహ, జూనియర్ లైన్‌మెన్ వెంకటేష్, అసిస్టెంట్ లైన్‌మెన్ సలీంతోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మట్టపల్లి మాధవరావు, కందుల సతీష్, వేములస్వామి, వేల్పుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో 24 గంటల మంచినీటి సరఫరాకు రూ.100 కోట్లతో ఎనిమిది జలాశయాలు

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవతో నిధుల మంజూరు

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా మన దునియా**

రామగుండం నగరంలో భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా, ప్రజలకు నిరంతరాయంగా 24 గంటల పాటు మంచినీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో ఎనిమిది ఉపరితల జలాశయాల నిర్మాణానికి ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ చొరవ తీసుకొని రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయించారని నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. రామగుండం నగరంలోని 57వ డివిజన్ కాకతీయ నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఉపరితల జలాశయ పనులను డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ పైపులైన్ల ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేయాలనే ఉద్దేశంతో రూ.100 కోట్ల అంచనా వ్యయంతో వివిధ ప్రాంతాల్లో ఉపరితల జలాశయాలు, పైపులైన్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ పనులు పూర్తయితే నగర ప్రజలకు మంచినీటి సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యను నివారించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నగరంలో ఇతర అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మరో రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించారని, సంబంధిత అనుమతులు వచ్చిన వెంటనే ఆ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. దీర్ఘకాలం మన్నికగా ఉండేలా నిర్మాణ పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో చేపడుతున్నామని మేయర్ స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతను పాటిస్తూ నిర్ణీత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముస్తఫా, గట్ల రమేష్, వెంగళ బాపు, నగరపాలక సంస్థ సహాయ ఇంజినీర్ మనోజ్, సూపర్‌వైజర్ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్యాపేట /నేరేడుచర్ల అక్టోబర్ 10మన దునియా**

స్పందన జూనియర్ కళాశాల, న్యూ అరబిందో డిగ్రీ కళాశాలల్లో శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎడవల్లి వెంకటరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ ధర్నా

## కరెంట్ కోతలకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ.. విద్యుత్ అధికారులకు వినతిపత్రం

**పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 10మన దునియా**

ఓదెల: మండుతున్న ఎండలు.. అప్రకటిత విద్యుత్ కోతలు.. ప్రజల ఇబ్బందులు! ఓదెల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డెక్కారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. విద్యుత్ కోతల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు ఇచ్చి ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక అవస్థలు పడుతున్నారని కరెంటు సకాలంలో అందించకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి అంతేకాకుండా ప్రజలను ఇబ్బందికి గురిచేస్తూ ఉన్నారని పేర్కొన్నారు బీఆర్ఎస్ నాయకులు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని, తరచూ విద్యుత్ నిలిచిపోవడానికి గల కారణాలను గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాల్సిన అధికారులు సమస్యలపై తక్షణమే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనతో ఓదెలలో విద్యుత్ సమస్య మరోసారి చర్చనీయాంశంగా మారింది. విద్యుత్ శాఖ అధికారులు సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు ఈ కార్యక్రమంలో రమేష్ బోడ కుంటి నరేష్ చింతం వెంకటస్వామి తీర్థాల కుమారస్వామి చింత మొగిలి సూత్రాల శ్రావణ్ కుమార్ రాచర్ల కుమార్ తోపాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం

- అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి
- మండల అధ్యక్షుడు ఉసికల రమేష్.
- 3 రోజుల పాటు ఓటు నమోదు కార్యక్రమం.

**భద్రాద్రి కొత్తగూడెం/జూలూరుపాడు/ అక్టోబర్ 10/మన దునియా**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ముందస్తు పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు ఉసికల రమేష్ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అర్హులైన పట్టభద్రుల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను సేకరించి, ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అధ్యక్షుడు ఉసికల రమేష్ మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకొని పట్టభద్రుల ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, పట్టభద్రులు తమ ఓటు ద్వారా నాయకుడని ఎన్నుకొని తమ గొంతును ఎన్నుకొన్న నాయకుడు ద్వారా చట్టసభల్లో వినిపించాలని పిలుపునిచ్చారు. తప్పనిసరిగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం మూడు రోజుల పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల జూలూరుపాడు మండల కోఆర్డినేటర్ చలమల విజయ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గణప సాయి, యాస రాకేష్‌తో పాటు పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.




# పితృదేవతల స్మరణలో మహా అన్నదానం

- మహాలయ అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

**నేరేడుచర్ల, అక్టోబర్ 10, శనివారం మన దునియా**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య సందర్భంగా శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం సుమారు 500 మందికి అల్పాహారం, మధ్యాహ్నం 600 మందికి అన్నసంతర్పణ చేశారు. గత 24 నెలలుగా దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పితృదేవతల పేరిట అన్నదానం చేయడం పుణ్యప్రదమని పేర్కొంటూ, కార్యక్రమానికి సహకరించిన దాతలకు, సేవలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. నేరేడుచర్లలో ఇంతటి సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, ఉట్కూరి నటరాజు, కందిబండ శ్రీనివాసరావు, ఉప్పల పుల్లయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, రాచకొండ రాంచంద్రరావు, తాళ్లూరి లక్ష్మీనారాయణ, తడకమళ్ల లక్ష్మీనరసింహస్వామి, భోనగిరి అంజయ్య, పోతుగంటి సత్యనారాయణ, జులూరి అశోక్, తడకమళ్ల పరమేశం, నిలా రాంమూర్తి, కట్టమూరి మధు, గరిణె వెంకన్న, అనంతుల సత్యనారాయణ, జగిని సురేశ్, పోలిశెట్టి అశోక్, రాచకొండ విజయ్, ఓరుగంటి గణేశ్, నిలా శ్రీనివాస్, గుండా సత్యనారాయణ, గుంటూరు రవి, విరవెల్లి శ్రీనివాస్, పాలవాయి గోపాలకృష్ణ, చారగుండ్ల వెంకటేశ్వర్లు, చెరుకు రాము, వెంపటి సత్యం, గజవెల్లి నర్సింహారావు, రాచకొండ సురేశ్, బొడ్డు నాగేశ్వరరావు, గరిణె వాసు, కొక్కండ్ల వెంకటేశ్వర్లు, చెక్క లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
ఆదివారం, అక్టోబర్ 11, 2026

# రాజీవ్ నగర్‌లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చి, ఆటపాటల్లో పాల్గొన్న కందుల సంధ్యారాణి**

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా మన దునియా**

రాజీవ్ నగర్‌లో లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ ఆధ్వర్యంలో వల్స సుజాత నివాసంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి కాలనీ మహిళలతో కలిసి వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, అనంతరం వారితో కలిసి బతుకమ్మ





ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలతో మమేకమై పండుగ సంబరాలను పంచుకున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు బతుకమ్మ వేడుకలు నిదర్శనమని అన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ, తిరుమల, కనకలక్ష్మి, లచ్చమ్మ, కళావతి, మహేశ్వరి, శ్యామల, పద్మ, సాయిప్రియ, సరిత, కవిత, పావని, శ్వేత, భాగ్య, సంజన, రమ్య, శారద, శాన్వి, యశస్విని, శాన్విక తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బీఐ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పెరిగిన వేతనాలు చెల్లించాలి

**బకాయి పీఎఫ్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి: సీఐటీయూ**

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా మన దునియా**




ఎస్బీఐలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పెరిగిన కనీస వేతనాలను అక్టోబర్ నెల వేతనంతో కలిపి చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎన్. బిక్షపతి డిమాండ్ చేశారు. గత కాంట్రాక్టర్ కార్మికుల వేతనాల నుంచి మినహాయించిన 11 నెలల పీఎఫ్ సొమ్మును వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. సీఐటీయూ అనుబంధ ఎస్బీఐ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ గోదావరిఖని ఆర్‌బీఓ కమిటీ సమావేశం శనివారం ఎన్టీపీసీ సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు ఎస్. పూర్ణచందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎన్. బిక్షపతి, సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం. రామాచారి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాలు వర్తించే కార్మికులకు కరువు భత్యం పెంచడంతో కనీస వేతనం రూ.565 పెరిగిందన్నారు. ఈ పెంపును ఎస్బీఐ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపజేసి అక్టోబర్ నెల వేతనాల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో కాంట్రాక్టు నిర్వహించిన కేహెచ్ఎఫ్ఎం ఫెసిలిటీ సంస్థ కార్మికుల వేతనాల నుంచి పీఎఫ్ సొమ్మును మినహాయించినప్పటికీ, కాంట్రాక్టు ముగిసి ఎనిమిది నెలలు గడిచినా 11 నెలలకు సంబంధించిన సొమ్మును వారి ఖాతాల్లో జమ చేయకపోవడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో ఎస్బీఐ యాజమాన్యం వెంటనే జోక్యం చేసుకుని బకాయి పీఎఫ్ సొమ్మును కార్మికుల ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి టి. జగదీశ్వర్, కోశాధికారి ఎరుకల మహేష్ బాబు, కార్యదర్శులు వేల్పుల ఆకాష్, సుభాష్, సతీష్, మహేష్, రాజేందర్, రమేష్, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /అక్టోబర్ 10 మన దునియా**



తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ నిదర్శనమని మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ అంటే కేవలం పండుగ మాత్రమే కాదని, మన బతుకుల్లోని బంధాలను, ఆప్యాయతలను చాటిచెప్పే గొప్ప సంప్రదాయమని కొనియాడారు. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలను పేర్చి, బతుకమ్మను భక్తిశ్రద్ధలతో కొలుస్తూ ఆడిపాడే ఈ వేడుక తెలంగాణ మహిళల జీవితాల్లో అత్యంత విశిష్టమైనదని చెప్పారు. కులమతాలు, పేద, ధనిక అనే తేడాలు లేకుండా అందరూ ఒక్కచోట చేరి వేడుక జరుపుకోవడం మన సమైక్యతకు అద్దం పడుతోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజ వేస్తూ, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ సందర్భంగా చెరువులు, జలవనరులు, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. ఈ బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంటా సరికొత్త వెలుగులు, సుఖసంతోషాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

# పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ నీటి విడుదల

**- రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి**

**- తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**

**రామగిరి, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 10 మన దునియా**

వర్షాకాలంలో సాగు చేసిన పంటలను కాపాడేందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) నుంచి శనివారం నీటిని విడుదల చేసినట్లు రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు. రేవెల్లి డిస్ట్రిబ్యూటరీ ద్వారా డీ-86, డీ-83 కాలువల నుంచి సోమవారం వరకు పంటలకు నీరు అందనున్నట్లు పేర్కొన్నారు. పంటలు చేతికొచ్చే దశ వరకు రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తామని ఆమె తెలిపారు. రైతులు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలకు అవసరమైన మేరకు నీటిని అందించుకోవాలని కోరారు. పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేయడానికి సహకరించిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్టీసీ ఎన్నికల్లో సత్తా చాటాం

**సూర్యాపేట,నేరేడుచర్ల,అక్టోబర్ 10,మన దునియా**

సింగరేణి, కొత్తగూడెం మేయర్, ఆర్టీసీ ఎన్నికల్లో సీపీఐ, ఏఐటీయూసీ సత్తా చాటాయని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. ఆర్టీసీ ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయీస్ యూనియన్ విజయం కార్మికులకు ఎర్రజెండాపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి సీపీఐ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు కత్తి శ్రీనివాసరెడ్డి, ముళ్ల జానయ్య, అమరారపు పున్నయ్య, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, కొమార్రాజు వెంకట్, ముత్యాల భాస్కర్, ఎస్.కే. సయ్యద్ పాషా తదితరులు పాల్గొన్నారు.




# రామగుండం అభివృద్ధికి ఎన్‌టిపిసి మరింత తోడ్పాటునందించాలి

**నూతన ప్రాజెక్టు హెడ్ ఫైజ్ తయ్యబ్‌కు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుభాకాంక్షలు**

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 9 పెద్దపల్లి జిల్లామన దునియా**

ఎన్‌టిపిసి సంస్థ సహకారంతో రామగుండం ప్రాంత అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆకాంక్షించారు. ఎన్‌టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రాజెక్టు హెడ్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన ఫైజ్ తయ్యబ్ శుక్రవారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో రాజ్ ఠాకూర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఫైజ్ తయ్యబ్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ప్రాంత అభివృద్ధిలో ఎన్‌టిపిసి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ సంస్థ సహకారంతో స్థానికంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ఎన్‌టిపిసి యాజమాన్యం తన వంతు సహకారాన్ని కొనసాగించాలని కోరారు.



# క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి ఎన్‌టీపీసీ ఎస్ఐ వెంకటస్వామి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా మన దునియా**

క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని ఎన్‌టీపీసీ ఎస్ఐ వెంకటస్వామి అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. శనివారం జ్యోతినగర్ టి.టి.ఎస్. కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు జట్టుగా పనిచేసే తత్వాన్ని అలవర్చుతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ కాలనీలకు చెందిన 28 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు సంతోష్ యాదవ్, ప్రకాశ్, కృష్ణ తెలిపారు. విజేత జట్టుకు ట్రోఫీతో పాటు రూ.20 వేల నగదు బహుమతి, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు ట్రోఫీతో పాటు రూ.10 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు వెల్లడించారు. టోర్నమెంట్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో జీపీఎల్-11, ప్రేమ్-11 జట్లు తలపడ్డాయి. పోటీల్లో పాల్గొంటున్న జట్లు హోరాహోరీగా ఆడుతూ తమ క్రికెట్ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు ఆయబ్, తేజ తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్యం ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

**అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో వక్తలు**

**గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /అక్టోబర్ 10/మన దునియా**

జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు, సమాజంలో ప్రత్యేక గుర్తింపు సాధించేందుకు దృఢమైన సంకల్పం, పట్టుదల ఉంటే చాలని, కుటుంబ నేపథ్యం లేదా పేదరికం ఏమాత్రం అడ్డంకి కాబోవని పలువురు యువతులు స్పష్టం చేశారు. మండల కేంద్రమైన ములకలపల్లిలోని గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువతులు పాఠశాల, కళాశాల విద్యల్లో తాము సాధించిన విజయాలు, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను బాలికలతో పంచుకుంటూ వారిలో స్ఫూర్తి నింపారు. ప్రతి బాలిక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సినీ, జానపద గీతాలకు బాలికలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సిస్టర్స్ ఉదయ, రీమా, దీప్తిలతో పాటు సంస్థ సిబ్బంది నాగరాజు, బాలరాజు, సుజాత, సంధ్య, నాగమణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com